



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 3 జనవరి 2026 పేజీలు 11




## జాగృతి అధ్యక్షురాలు కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 02):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జాగృతి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి,కామారెడ్డి అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్‌గౌడ్, మేడ్చల్ అధ్యక్షులు రామిడి వెంకట్‌రెడ్డిలు నూతన సంవత్సరం పురస్కరించుకుని శుక్రవారం నగరంలో జాగృతి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కప్పాటి మాట్లాడుతూ.. జాగృతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్‌లో చేపట్టేబోయే కార్యక్రమాలు,సంస్థాగతంగా బలోపేతం కోసం కవితకు వివరించినట్లు పాండురంగాడ్డి తెలిపారు. కార్యక్రమంలో బాబురావు, చీమల రమేష్, చదలవాడ విష్ణుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అజేయ శక్తిగా ఎదగాలి

### గ్రూపులు బువ్వ పెట్టవు: ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 02):** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీల బీజేపీ నాయకుల సమావేశం మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని, ప్రజలు మెచ్చే సుపరిపాలనతోనే ఆ గెలుపు నిలుస్తుందని పేర్కొన్నారు. సమస్యలపై పోరాటం అవసరమే అయినా, వాటికి శాశ్వత పరిష్కారం అధికారంలో ఉన్నప్పుడే సాధ్యమని స్పష్టం చేశారు. దుర్మార్గాన్ని అడ్డుకునే శక్తి అధికారానికే ఉంటుందన్నారు. 370 ఆర్టికల్ రద్దు, రామాలయ నిర్మాణం వంటి దశాబ్దాల కలలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటంవల్లే నెరవేరాయని గుర్తు చేశారు. అధికారం లేకుంటే గెలిచిన వారి ఇంటి ముందు కాపలా కాయాల్సిన పరిస్థితి వస్తుందని, అలాంటి పరిస్థితి పోవాలంటే మనమే గెలవాలని కార్యకర్తలకు సూచించారు. తాను ఎంపీగా గెలవడం పూర్తిగా

మిగతా 2లో








## రాష్ట్ర గణిత పోటీలకు కమ్మదనం గురుకుల విద్యార్థిని శృతి

2 లో

## కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్

2 లో



## సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

★చంద్రాయన్‌పల్లిలో మినివాటర్‌ట్యాంకు నిర్మాణానికి భూమిపూజలో సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి

2 లో





2 లో

## తుక్కుగూడనుజోన్‌గా ఏర్పాటు చేయాలి

# బీజేపీ అజేయ శక్తిగా ఎదగాలి

**మొదటిపేజీ తరువాయి...**

కార్యకర్తల అండదండల వల్లేనని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్క ప్రజాప్రతినిధి కూడా ఓడిపోలేదని తెలిపారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవంతో పాటు, సుమారు 40 ఎన్నికలకు ఇంచార్జిగా పనిచేశానని వివరించారు.గెలుపుకు మార్గదర్శకంగెలవాలంటే ముందుగా మంచి అభ్యర్థిని ఎంపిక చేయాలని, సామాజిక వర్గాల సమీకరణ తప్పనిసరి అని తెలిపారు. సరైన వాతావరణ కల్పన జరగాలని, ప్రత్యర్థుల్లో చెమటలు పట్టించే స్థాయిలో పోరాటం చేయాలని సూచించారు. గట్టి నాయకులను పార్టీలోకి తీసుకురావడం అవసరమన్నారు.స్థానికంగా గ్రూపుల రాజకీయాలు పార్టీకి నష్టం చేస్తాయని స్పష్టం చేస్తూ, "గ్రూపులు బువ్వ పెట్టవు" అని తేల్చిచెప్పారు. పార్టీలో చేరిన నాయకులను గౌరవించి, విశాల హృదయంతో అక్కున చేర్చుకోవాలని సూచించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని, పరిపక్వతతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.నిజమైన కార్యకర్తకు పిల్లల ఫీజు కట్టే డబ్బులు కూడా ఉండవని, కానీ పార్టీ బలంగా ఉంటే గెలుపుకు డబ్బులు అవసరం లేదని వ్యాఖ్యానించారు. కేవలం డబ్బుతోనే రాజకీయాలు నడవవని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ఏర్పడిన వేవ్ వల్లే బీజేపీకి భారీ మెజారిటీ వచ్చిందని, ఆ వేవ్‌ను మనకు



అనుకూలంగా మలచుకోవడమే నాయకుల బాధ్యత అని అన్నారు. తన వల్ల కొంతమేర ఓట్లు పెరిగి ఉండొచ్చుగానీ, గెలుపు మాత్రం మోదీ నాయకత్వం వల్లేనని పేర్కొన్నారు.చివరిగా, "నన్ను మీరు గెలిపించారు. మీ గెలుపు కోసం నేను కూడా ఉడత భక్తిగా కష్టపడతాను. ప్రజలే నా దేవుళ్లు" అని పేర్కొంటూ, గెలుపే లక్ష్యంగా పనిచేయడంలో ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, నందా రెడ్డి, చంద్రారెడ్డి, శోభమ్మ, రామోజీ, సురేష్, మోహన్ రెడ్డి, సుధాకర్, లక్ష్మమ్మ, శైలజ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పావని తదితరులు పాల్గొన్నారు.



# కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 2): కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, సెర్ఫ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, పండించిన కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలన్నారు. ఎకరాకు 8 క్వింటాళ్ల చొప్పున రోజుకు ఒక రైతు 40 క్వింటాళ్లు విక్రయించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, మార్కెట్ కమిటీ సిబ్బంది, నాఫెడ్, సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుక్కుగూడనుజోన్‌గా ఏర్పాటు చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 020: నిర్వాహణ, పరిపాలన సౌలభ్యం కొసం తుక్కగూడ, ను జోనుగా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకలు తెలిపారు. శుక్రవారం శంషాబాద్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ చంద్రకళకు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుక్కుగూడా, మంఖాల్ వార్డులలో దాదాపుగా 50 వేల నుండి 70 వేల వరకు జనాభా నివసిస్తున్నారని , గ్రామీణ వాతావరణం కలిగి ఉందని అన్నారు.వ్యవసాయం ,రోజువారి కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నారని, వారి అవసరాల నిమిత్తం శంషాబాద్ కార్యాలయనికి వేళ్లలంటే 20 కిలో మీటర్ల దూరం ప్రయాణ వలసి వస్తుందని తెలిపారు.ప్రజా సమస్యలపై పాలన ఇబ్బంది కలుగుతుందని వాటిని దృష్టిలో పెట్టుకొని తుక్కుగూడను సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జె లక్ష్మయ్య యాదవ్, తుక్కుగూడ మాజీ కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, సప్పిడి రాజు ముదిరాజ్,నాయకులు యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు,యు శ్రీనివాస్ ,బాకారం వెంకటరాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గణిత పోటీలకు కమ్మదనం గురుకుల విద్యార్థిని శృతి




ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్ ( జనవరి 02 ): మండల పరిధిలోని కమ్మదనం బాలికల గురుకుల విద్యార్థిని శృతి రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల ఇంచార్జీ ప్రిన్సిపల శారద తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో సుమారు 272 మంది విద్యార్థులు పాల్గొనగా కమ్మదనం గురుకు పాఠశాల నుంచి శృతి పాల్గొని గణిత పోటీల్లో మొదటి బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పదవ తరగతి చదువుతున్న శృతి ఉత్తమ ప్రతిభ చూపడం తో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన ట్లు తెలిపారు. శృతికి 1200రూపాయల నగదు, సోలార్ స్టడీ ల్యాంపును పాఠశాల తరుపున బహుమతిగా అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికవ ్డం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంధి ప్రత్యేకంగా అభినందించారు. పట్టుదలతో ఏదైన సాధించవచ్చు అని శృతి చాటిచెప్పిం దని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

## చంద్రాయన్‌పల్లిలో మినివాటర్‌ట్యాంకు నిర్మాణానికి భూమిపూజలో సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): సమిష్టి కృషి , ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల నిర్వాహణలో పంచాయతి పాలకవర్గసభ్యులతో పాటు ప్రజలంతా పర్యవేక్షకులుగా మారి అభివృద్ధి పనులను నాణ్యతగా పూర్తిచేసుకోవడంతో పాటు సమస్యలన్ని పరిష్కరించుకోవచ్చని వివరించారు. చంద్రాయన్‌పల్లి గ్రామంలో ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన మినీ వాటర్‌ట్యాంకు నిర్మాణానికి శుక్రవారం ఉపసర్పంచ్ అవ్వారి జ్యోతిపాండు, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి స్థానికంగా వున్న ఆదాయవనరులతో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిల సహకారంతో నిధులు మంజూరుచేయించి చంద్రాయన్‌పల్లిని సమస్యలు లేని గ్రామపంచాయతిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే పంచాయతి పాలకవర్గం దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తామని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు గడుసు అరుణదాసు, శేఖర్, మెండె సురేష్, ఎలసాని యాదిరెడ్డి, సాలమ్మ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి కొండల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గడుసు తానయ్య (అక్తర్), ఎలుగుల శేఖర్, పడాల బలరాం, ఎరుకలి ముత్తయ్య, మెండె శ్రీకాంత్, వెంకన్న, మల్లయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అన్నోజిగూడ డంపింగ్ యార్డు తొలగింపు

▶▶ చెరువుల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలి ▶▶ జోనల్ కమిషనర్‌కు మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వినతి



ఘట్‌కేసర్, రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 02): ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్న అన్నోజిగూడ చెత్త డంపింగ్ యార్డును వెంటనే తొలగించి, పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలను సుందరీకరించాలని కోరుతూ పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శుక్రవారం జీహెచ్ఎంసీ ఉప్పల్ జోన్ కమిషనర్ రాధిక గుప్తకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కార్యాలయంలో కమిషనర్ రాధిక గుప్తకు, ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ బంధన్ కుంట, మిరాలం కుంట, పోచారం పెరుమండ్ల కుంట, నారపల్లి పెద్ద చెరువు, చిన్న చెరువు, వెంకటాపూర్ నాడెం చెరువుల్లోకి మురుగు నీళ్లు చేరుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో చెరువుల పరిసర ప్రాంతాల్లో దుర్గంధ వాసనలు వ్యాపించడంతో పాటు దోమల పెరుగుదల అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితి అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా చెరువులు, కుంటలను శుద్ధి చేసి సుందరీకరణ పనులు చేపట్టాలని, మురుగు నీరు చెరువుల్లోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అన్నోజిగూడ



ఔటర్ టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డు స్థానికులకు తీవ్ర అసౌకర్యంగా మారిందని, దానిని వెంటనే అక్కడి నుంచి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## కష్టపడ్డ వారి సేవకు గుర్తింపు లభించాలి అంటే టి ఆర్ ఆర్ కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

★ చౌడాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పరిగి చందు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02): కాంగ్రెస్ పార్టీ అంటేనే కష్టపడ్డ వారిని గుర్తించగలిగే పార్టీ అని కార్యకర్తలను గుర్తించే పార్టీ అని వికారాబాద్ జిల్లా ప్రజల కోరికను నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పరిగి చందు మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో గ్రామస్థాయి నుండి ప్రతి గడప గడప కోరుకుంటున్న ప్రజల చిరకాల కోరిక పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మంత్రిగా చూడటమే అని అన్నారు. పరికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా ఆర్థిక కోసం నిరంతరం జిల్లా స్థాయి నుండి బాధ్యతలు,బరువులు రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా మొట్టమొదటి స్థానంలో ఉండి గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్షంలో కూడా ఉండి పరిగి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రథంలో పరుగులు పెట్టించాడని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రివర్గంలో చోటు కల్పిస్తే వికారాబాద్ జిల్లాలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దే నాయకుడు రామ్మోహన్ రెడ్డి కావున మంత్రివర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ నరసింహా నాయక్‌కి ఘన సన్మానం

▶▶ ప్రజాసేవలో అంకితభావాన్ని,నిబద్ధతను చూపగల నాయకుడు నరసింహా నాయక్ ▶▶ వికారాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్ గాంగ్య నాయక్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02): ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు పాలనలో అంకిత భావాన్ని, నిబద్ధతను పాటిస్తూ ప్రజాభిమానాన్ని పొందాలని అంటూ వికారాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్ కేతావత్ గాంగ్యనాయక్ చౌడాపూర్ మండల పరిధిలోని వాల్యానాయక్ తాండా గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికైన నర్సింహా నాయక్ ను వారి నివాసానికి వెళ్లి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహా నాయక్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధితో పాటు జాతి ఔన్నత్యం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

▶▶ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం ▶▶ సర్పంచ్ దేవిబాయ్ దేవుజా



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02): గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ దేవిబాయ్ దేవుడా పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండా (కె) లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ దేవిబాయ్ దేవుడా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామపంచాయతీ భవనాన్ని నాణ్యతతో నిర్మిస్తామన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరోజ, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్ ఉన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎవ్వరిని పార్టీ సహించదు

★ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ సస్పెండ్

★ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ వెల్లడి



ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 2): పార్టీ కి వ్యతిరేకంగా పనిచేస్తే ఎవ్వరిని పార్టీ సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ తెలిపారు.మండల పరిదిలోని మైలారం గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,విజయ్ కుమార్ ల ను సస్పెండ్ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.పార్టీ నుండి సస్పెండ్ చేసిన వారిలో ప్రవీణ్ కుమార్,విజయ్ కుమార్ లు వున్నారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థికి ప్రచారం చేసినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధి పనులపై సమావేశం



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 2): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మహిళా సమాఖ్య భవనం మంజూర్ తదితర వాటిపై చర్చించి తీర్మానించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూర్‌కు వినతి

కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూర్ కోసం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ వార్డు సభ్యులతో కలిసి వినత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మైలారం కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు ప్రవీణ్





ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 02): మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. శుక్రవారం వికారాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మద్దులపల్లి ప్రవీణ్ కుమార్ కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండలం పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఎస్టీ.సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్ మైలారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని అమలు చేసిన సర్పంచ్ సత్యం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 02) గ్రామపంచాయతీఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆమనగల్లు మండలంలోని సింగంపల్లి సర్పంచ్ సత్యం శుక్రవారం తన హామీని అమలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు, వాహనదారులకు అసౌకర్యంగా ఉన్న రోడ్డు తో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆకుతోటపల్లి నుంచి సింగం పల్లి మీదుగా పోలేపల్లి గేట్ వరకు ఉన్న మట్టి రోడ్డుకు మరమ్మత్తు చేసి వారి ఇబ్బందులను తొలగించారు. గ్రామస్తుల సమస్యను ఎన్నికైన వెంటనే పరిష్కరించిన సర్పంచ్ సత్యం ను గ్రామస్తులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ రవీంద్ర, వార్డు మెంబర్స్ నర్సింహ, అయోధ్య, తానేష, మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ వ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి :ఎంపీ, ఎమ్మెల్యే





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 02) న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు సూచించారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీని శుక్రవారం హైదరాబాదులోని ఎంపీ, ఎమ్మెల్యేల నివాసాలలో ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ ,ఎమ్మెల్యే లు మాట్లాడుతూ న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు,సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని చెప్పినట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, కల్వకుర్తి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ, హైకోర్టు న్యాయవాది లింగం గౌడ్ , టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేతల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కెఎన్‌ఆర్ సేవాదళం వ్యస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్.ఎన్. రెడ్డి, పులికృష్ణ, జెల్ల రమేష్‌గౌడ్ తదితరులతో కలిసి హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ వివరించారు.



# ప్రభుత్వ బడుల బలోపేతంలో సంఘాలదే ప్రధాన భూమిక

▶▶ యుటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఎంఈఓ మనోహర్ ▶▶ సామాజిక బాధ్యతతో పనిచేసే సంఘం టిఎస్‌యూటిఎఫ్ ▶▶ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 02 ) : ప్రభుత్వ బడుల బలోపేతంలో ఉపాధ్యాయ సంఘాలదే ప్రధాన భూమిక అని ఫరూఖ్‌నగర్ మండల ఎంఈఓ మనోహర్ అన్నారు. శుక్రవారం మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, కార్యదర్శి బిజిలి సత్యంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిస్‌యూటిఎఫ్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హజరు శాతాన్ని పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం యూటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పనే చేసే ఏకైక సంఘం యూటిఎఫ్ అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ఇవ్వాలని పెరుగుతున్న అవజౌతం ధనరాలకు అనుగుణంగా పీఆర్సీని పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ రాక మనోవ్యథకు గురవుతున్నారని, కొందరూ ప్రాణాలు కోల్పోయారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంధర్, అరుణ, బాలయ్య, కృష్ణ, భరత్‌కుమార్, నర్సింలు, కృష్ణయ్య, సతీష్, శ్రీనివాస్, శివరాములు, సమత, పరమేశ్వరి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) : మహిళల విద్య, సామాజిక న్యాయం కోసం సావిత్రిబాయిపూలే చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత కొనియాడారు. తెలంగాణ డిగ్రీ కళాశాల లెక్చరల్స్ ఆధ్వర్యంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో డిసెంబర్ 28న హైదరాబాద్‌లోని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమిలో మాతా సావిత్రిబాయిపూలే జీవిత చరిత్ర–నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీలో బహుమతులు సాధించిన వారికి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.25వేలు, తృతీయ బహుమతి రూ.15వేలతో పాటు 5మంది విద్యార్థులకు రూ.5వేల చొప్పున ప్రధానం చేయనున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళల చదువుకునేందుకు సావిత్రిబాయిపూలే చేసిన సేవలు గొప్పవని, ఆమె స్పూర్తితో ఎంత మంది మహిళలు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ఈ బహుమతి తమ కళాశాల విద్యార్థికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చేవెళ్ల డిగ్రీ కళాశాల ప్రతిష్ఠ రాష్ట్రస్థాయిలో మరింత పెరిగిందని అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) : దళిత వ్యక్తిని జాతిపేరుపై దూషించిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితుడు రాజు, ఆలూర్ అంబేద్కర్ సంఘం సభ్యులు శుక్రవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి డిటెక్టివ్ సీఐ చట్టు ఉపేందర్, ఎస్సై సంతోష్‌రెడ్డిలకు పత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.... జాతి పేరుతో కిష్టాపురం రాజును దూషించి చంపుతామని బెదిరించినవారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జాతి పేరుతో బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతి కాదని, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞాప్తి చేశారు. భూవ్యాపారంకు సంబంధించిన డబ్బులు అడిగితే జాతి పేరుతో దూషించి మనోభవలు దెబ్బతీశారని ఆవేధన వ్యక్తం చేశారు. రాజును బెదిరించిన వారిలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారు ఉన్నారని, రాజుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రాజుకు న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాజుకు

# కలిసికట్టుగా పనిచేసి మక్తమాధారాన్ని అభివృద్ధి చేసుకుందాం

★పాలకవర్గసమావేశంలో గ్రామాభివృద్ధిపై సర్పంచ్ నర్సింహ్మాగౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 02): ప్రజల భాగస్వామ్యంతో పంచాయతి పాలకవర్గసభ్యులందరం కలిసికట్టుగా పనిచేసి మక్తమాధారం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆ గ్రామ సర్పంచ్ నర్సింహ్మాగౌడ్ అన్నారు. గ్రామంలోని అన్ని వార్డులలో ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచొరవ చూపుదామని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం పంచాయతి పాలకవర్గసమావేశం సర్పంచ్ నర్సింహ్మాగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో మొట్టమొదటగా మహిళా సంఘం భవన నిర్మాణం, యువతకు క్రీడా మైదానం, అన్ని వార్డుల్లో వీధిలైట్లు, గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత, అవసరమైన చోట్ల అండర్ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యతనివ్వనున్నట్లు చెప్పారు.అదేవిధంగా జియో సెల్ టవర్ తదితర సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి, శ్రీకాంత్ గౌడ్, ఎర్రమల యాదయ్య, మరల యాదయ్య, అక్యరి మహేశ్వరి, బండి సరిత, ఆక్యారీ మైసమ్మ, గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల కనుగుణంగా వార్డుల సంఖ్య పెంచాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 02) ఆమనగల్లు మున్సిపాలిటీలో ఓటర్ల కనుగుణంగా వార్డుల సంఖ్య పెంచాలని కల్వకుర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే, విద్యార్థి రాజకీయ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒగ్గు వినయ్ విప్లవ్ కోరారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల ప్రకారం ఒక్కొక్క వార్డులో వ్యవధి కి మించి ఓటర్ల సంఖ్య ఉందని ఆయన వివరించారు. ఈ విషయంపై అధికారులు స్పందించి ప్రస్తుతం ఉన్న పదిహేను వార్డులలో ఒక్కొక్క వార్డులో ఎంత ఓటర్ల వ్యవధి ఉండాలో అంత కేటాయించి వార్డుల సంఖ్య పెంచాలని ఆయన కోరారు.

# చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ జాం రవి



శామీర్ పేట, మేజర్ న్యూస్(జనవరి, 02)మేడ్చల్ జిల్లామూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని చర్చి నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో నిర్మాణానికిగాను మూడు చింతల పల్లి మాజీ సర్పంచ్ జాం రవి గురువారం లక్ష రూపాయలు చెక్కును చర్చి పాస్టర్ ఇమానియల్ కు విరాళంగా అందజేశారు. అదేవిదంగా ఎంసీ పల్లికి చెందిన పెద్దలు కామిడి బాలరాజేందర్ రెడ్డి చర్చి నిర్మాణానికి సరిపడా ఇటుక విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు. చర్చి నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తున్న మాజీ సర్పంచ్ జాం రవి, బాల రాజేందర్ రెడ్డి లకు ఫాస్టర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ అత్వేల్లి మురళి గౌడ్,నాయకులు జెర్రి పోతుల నర్సిములు, తూము వేణుగోపాల్ రావు,బుర్గు నర్సిములు, బుర్గు యాదగిరి, నాయకులు వెంకటేష్,తూము శ్రీశైలంతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిజెఆర్ జన్మదిన వేడుకలు

▸▸ ప్రజా సేవలో ఎంతో సంతృప్తి ▸▸ పీర్జాదిగూడ మాజీ కో ఆప్షన్ మెంబర్ చిలుముల జగదీశ్వర్ రెడ్డి





మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 02 రాజకీయ జీవితంలో ప్రజా సేవా చేయడంలో ఎంతో సంతోశాన్ని ఇచ్చిందని పీర్జాదిగూడ మాజీ కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అభిమానులు,కాలనీ సంఘాల నేతలు పలువురు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు హాజరై శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్, కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్ ప్రభుగౌడ్, కొంపల్లి వెంకటేష్ గౌడ్,మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి, సుధాకర్,సుమిత్ పాల్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

★ సర్పంచ్ శాంతి తులసీరామ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02):గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ శాంతి తులసిరామ్ అన్నారు. మండల పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామ పంచాయతీలోని కిచ్చనకుంట తండాలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని గమనించి గ్రామ సర్పంచ్ శాంతి తులసిరామ్ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బంది లేకుండా ఉండాలని పైప్ లైన్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# డీసీసీ అధ్యక్షుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 02)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను మేడ్చల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎర్రవల్లి రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇటీవల నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి పూర్తిగా గ్రామీణ స్వరూపంలో ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంకా అభివృద్ధి చెందని గ్రామాలు అనేకం ఉన్నాయని, మౌలిక వసతుల లోటుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వర్ధ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, ఎర్రోళ్ల కృష్ణ, సద్ది ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

★ ఆర్బీఓఎల్ సిఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02)ః పేదలకు మెరుగైన సేవలే లక్ష్యంగా వైద్యులు పని చేయాలని ఆర్బీఓఎల్ సిఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ హెల్త్ కేర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు పేదవారికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ఆస్పత్రి నిర్వహకులు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి : సర్పంచ్ అంబికా లాలు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02)ః మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ అంబికా లాలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్ నాయక్ తో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు ఇలా ఎన్నో సదుపాయాలు సమకూర్చడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ రాజు, వార్డు మెంబెర్స్ వడిత్య కవిత శంకర్, శారద గోవర్ధన్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ పాఠశాల బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 02)ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్షణ విద్య ను బాలికలకు ప్రభుత్వ సహకారం చే ఉచితంగా అందజేయబడుతుందనీ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన అనేది శారీరక బలం, మానసిక ధైర్యం ఆత్మరక్షణ నైపుణ్యాలను బాలికలకు పెంపొందించే విధానం అని తెలియజేశారు. స్వీయ శిక్షణ సాధన చేయడం వల్ల శరీరం దృఢంగా మారుతుందని చురుకుదనం పెరిగి ఏకాగ్రత మెరుగుపడుతుందని స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి గుణాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు.సమాజంలో ఎదురయ్యే ప్రమాదాల నుండి బాలికలు తమను తాము రక్షించుకోవడం కోసం ఈ విద్య ఎంతో ఉపయోగపడుతుందని, ఆత్మస్థైర్యాన్ని నేర్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ బోయిని రాములు ఫిజికల్ డైరెక్టర్ సత్తయ్య మరియు ఉపాధ్యాయ బృందంతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

★ దోమ మండల విద్యాధికారి వెంకట్



దోమ, మేజర్ న్యూ (జనవరి 02)ః దోమ మండల విద్యాశాఖాధికారి వెంకట్ పాలేపల్లి, చంచుగుడా,మోత్కూరు ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్శనలో విద్యార్థుల రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలను, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు మరియు నోట్‌బుక్‌లను పరిశీలించారు. అంతేకాకుండా మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని కూడా పరిశీలించి, సంబంధిత సిబ్బందితో చర్చించడం జరిగింది. పాఠశాలలో జరుగుతున్న బోధనా ప్రక్రియలు, విద్యార్థుల ప్రగతిని సమీక్షించి, అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు.ప్రత్యేకించి 3వ తరగతిలో ఉన్న విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టి, వారి అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరచాలని,ఎఫ్ ఎల్ ఎస్ కి అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ తనిఖీ ద్వారా ప్రాథమిక విద్యా నాణ్యతను మరియు మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని మరింత పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ గారు సూచించారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ ప్రధానోపాధ్యాయులు పాండు సార్,పాలేపల్లి ఊఓ రామచంద్ర రెడ్డి, చంచుగుడా ప్రధానోపాధ్యాయులు మహేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డిని మర్యాదపూర్వకంగా నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి కలిసి శుభాకాంక్షలు తీయజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.
కీసర,మేజర్ న్యూస్ (జనవరి 02)ః

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 02) కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శుక్రవారం హైదరాబాదులో ఆయన నివాసంలోఎంపీడీవో కుసుమ మాధురి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొనిఆమెపూల బొకే ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం ప్రజా పాలనలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిచిందని,నూతన సంవత్సరం లో మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగాఅధికారులు కృషి చేయాలని, అదేవిధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడ మే తన లక్ష్యం అని చెప్పినట్లు ఎంపీడీవో చెప్పారు. అదేవిధంగా జడ్పీ సీఈవో కృష్ణారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆమె వివరించారు.



# ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ★కొల్కులపల్లిలో మహిళలకు ఇందిరమ్మచీరల పంపిణీలో గ్రామ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళలంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరల్లో కొన్ని చీరలు నాణ్యతగా వుండేవి కావని ,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు అందరికి ఒకే నాణ్యతతో పాటు ఒకే రంగు, డిజైన్‌తో పంపిణీ చేస్తున్నందున ఆనందంగా వుందని లబ్ధిదారులైన మహిళలు కొనియాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈమేరకు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో సాధారణ ఎన్నికల కారణంగా నిలిచిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం పంచాయతి కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధరెడ్డి , ఉపసర్పంచ్ రెడ్డమోని అలివేలురాజుతో కలిసి మహిళాగ్రూపుల సభ్యురాండ్లకు ఇందిరమ్మ చీరలు పంపిణీగావించి మాట్లాడుతూ మహిళా చైతన్యానికి, వారి అభ్యుధయానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా మహిళల కొరకు మహాలక్ష్మి, గృహజ్యోతితో పాటు అనేక సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యురాండ్ల ఆర్థిక స్వావలంభనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి బస్సులను కేటాయించి వాటి నిర్వాహణ బాధ్యతలను అప్పగించినట్లు వివరించారు. రాబోవు రోజుల్లో మహిళల మేలుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేయనున్నట్లు సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపుల సభ్యురాండ్లు, పంచాయతి పాలకవర్గసభ్యులతో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల కమిటీ అధ్యక్షులుగా మెరుగు నాగరాజు



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 02): గ్రామ పాలన అధికారుల మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. శుక్రవారం జీపీవోలు సమావేశంలో మండల అధ్యక్షులుగా మెరుగు రాజు, ప్రధానకార్యదర్శి కె.మాధవి, ఉపాధ్యక్షులు జి.కిరణ్‌కుమార్,కోశాధికారి సంతోష,ర్గనైజింగ్ సెక్రటరీ యు.మహేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

★తాహసీల్దార్ గోపాల్, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, ఆర్ఐ యాదగిరి లను జీపీవోలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలి

## ▶▶ సర్పంచ్ సరికొండం పాండు ▶▶ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం, అన్న ప్రాసన

కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 02):అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని వారికి సరియైన సమయంలో పోషకాహారాలు అందించాలని సర్పంచ్ సరికొండ పాండు తెలిపారు.శుక్రవారం కందుకూరులోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...అంగన్వాడిలో చదువుతున్న చిన్నారులకు పోషకాహారం లోపం రానివ్వకుండా బలవర్ధకమైన ఆహరం అందించే విధంగా చూడాలని సూచించారు.అంగన్వాడీలలో ఎలాంటి సమస్యలను ఉన్న తన దృష్టికి తీసుకరావలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, మోటి రమేష్, కందడి నర్సింహ, ఎడ్ల లక్ష్మీకృష్ణ, ఉమాకాంత్‌రెడ్డి,తాళ్ల కార్తిక్, గాదే రవిందర్, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు గాదే కుమార్, సీనియర్ నాయకులు సరికొండ చిన్న జగన్,



సుదర్శన్,పాముల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు- చౌదరి గూడెం మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా బొడ ము పాటి శ్వేత చంద్రబాబు గౌడ్ ఎన్నిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( జనవరి:1): జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు జకారా ము సర్పంచ్ చంద్ర శేఖర్ బొడ ము పాటి శ్వేత చంద్రబాబు గౌడ్ ను ప్రతిపాదించారు, తుంపల్లి సర్పంచ్ బోయ రా వ ం చ ం ద్ర య్య బలపర్చారు. ఈ రోజు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న షాద్ నగర్ లో నీ కుంట్ల రాంరెడ్డి పంక్షన్ లో నిర్వ ఇంచినా నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ ఎన్నిక స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చౌదరి గూడెం మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా బొడంపాటి శ్వేత చంద్రబాబు గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుట్టం పల్లి సర్పంచ్ ఇరనిజంగయ్య, పిర్జాపూర్ నర్సింహులు, ఎల్కాగుడ సర్పంచ్ బంధయ్య, చందు నాయక్, కుమార్ నాయక్, ధీమా నిలయా, జిల్లేడు సర్పంచ్ బెక్కె ము మౌనిక శశిధర్, ఘనపూర్ సర్పంచ్ పావని శివ, లచ్యం ప్యాటా సర్పంచ్ సునీత,
తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి. శ్వేత చంద్రబాబు గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

# 150 మంది అభాగ్యులకు అన్నదాన వితరణ

## - కాంగ్రెస్ నేత చిగురింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు - మాతృదేవోభవ అనాధ అభాగ్యులకు నిజమైన సేవ... అన్నదానం మహాదానం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02): మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ పరిధిలో గల నాదర్‌గుల్ డివిజన్‌లో ఉన్న మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విశేష అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న సుమారు 150 మంది అభాగ్యులకు అన్నదాన వితరణ చేపట్టి, మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ..సమాజంలోని నిరాధారులకు చేయూతనివ్వడమే నిజమైన సేవ. అన్నదానం మహాదానం అన్న భావనతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందిని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, పెద్దబావి బాబు, రవి గౌడ్, ఓర్సు స్వామి, గిరి ముదిరాజ్, రవి కుమార్, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో అభినందనలు పొందారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 02) : సాయిరాం డయాగ్నోస్టిక్ సెంటర్ ఆద్వర్యంలో తలకొండపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం 2026వ నూతన క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో పలువురు ప్రజా ప్రతి నిథులు, నాయకుల చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, బాజేపి జిల్లా నాయకులు శానమోని పాండు ప్రసాద్ ముదిరాజ్, వార్డు సభ్యులు వెంకటేష్‌యావ్, డాక్టర్ కృష్ణ, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యాక్షులు తుమ్మ నర్సింహ్మా, గరవ అధ్యాక్షులు రవి ప్రసాద్, గ్రామీణ వైద్యులు సత్యంముదిరాజ్, మాణీక్యం, శ్రీనివాస్, వెంకటేష్, శేఖర్, పాండు, ప్రభాకర్, శివకృష్ణ, రామకృష్ణ, నాయకులు కండె జగతయ్య, రవి, సురెందర్‌రెడ్డి, అనిల్ కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# ఒక్క గ్రామానికి ఇన్ని పనులు ఇచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

## ▶▶ గ్రామ యువకులు ▶▶ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 02): మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి తెరాస ప్రభుత్వ హయాంలో తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరి పేట్ వీరేందర్, మాజీ గ్రామ సర్పంచ్ కుర్వ నాగార్జున ద్వారా మన గ్రామానికి అందిన పథకాలు , జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయని వెల్లడించిన గ్రామ యువకులు. వీరేందర్ రెడ్డి హయాంలో గ్రామ మాజీ సర్పంచ్ నాగార్జున సమక్షంలో పైలెట్ రోహిత్ రెడ్డి మా గ్రామానికి ఇచ్చిన అభివృద్ధి పనులు

1.మన గ్రామంలో మిషన్భగీరథ పథకం కింద ఇంటింటికి తాగునీటి పంపిణీ2.మన గ్రామంలో మిషన్ భగీరథ పథకం కిందఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం3.మిషన్ భగీరథ పథకంతో మన గ్రామంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం4.గ్రామంలో హైమాస్ట్ లైట్ల బిగింపు5.గ్రామంలో సిసి కెమెరాల బిగింపు6.మన గ్రామంకు చెత్త సేకరణకు ట్రాక్టర్ మరియు ట్యాంకర్ పంపిణీ. 7.మన గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం8.మన గ్రామంలో చెత్త డంపింగ్ యార్డు నిర్మాణం9.మన గ్రామంలో పల్లెప్రకృతి వనం అభివృద్ధి10.మన గ్రామంలో నర్సరీ ఏర్పాటు. 11.మన గ్రామానికి డిఎంఎఫ్ టీ, ఎస్ డీఎఫ్, సిడిపి, ఉపాధి హామీ కింద నిధుల కేటాయింపు. 13.మన గ్రామంలోని పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ 14.మన ఊరు..మన బడి కింద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు. 15.గ్రామానికి సిఆర్ఆర్(గ్రామీణ రోడ్ల నిర్మాణం) కింద ప్రత్యేక నిధుల మంజూరు. 16.ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణంకు నిధులు. 17. గ్రామాలలో నూతన పంచాయతీ భవన నిర్మాణంకు నిధులు18.క్లస్టర్ స్థాయిలో రైతు వేదిక నిర్మాణం19.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, ఆసరా, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, కంటి వెలుగు పథకాల కింద గ్రామీణ ప్రజలకు మేలు జరిగింది.అదేవిధంగా మన గ్రామంలో శివాజీ విగ్రహం,మరియు అంబేద్కర్ విగ్రహం,మరియు బిఇ కాలనీ లోని ఎల్లమ్మ గుడి నిర్మాణం ఇంకా ఎన్నో ఎన్నెన్నో. పనులు చేపట్టిన ఘనత మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి దీనిని గ్రామస్తులు పేర్కొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## ★ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లాల్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆస్మా, ఉప సర్పంచ్ బుజ్జి, తండావాసులు దశరథ్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో త్రాగునీటి సమస్యపై బీజేపీ బూత్ పర్యటన

## ★ మహిళల ఆవేదన.. పరిష్కారం చూపకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 02): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో తీవ్రంగా మారుతున్న త్రాగునీటి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు బూత్ స్థాయిలో పర్యటించారు. మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అత్వెల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి నీటి కష్టాలను వివరించారు. వారానికి ఒక్కసారి మాత్రమే త్రాగునీరు సరఫరా అవుతుండటంతో వంట, గృహ అవసరాలు, పిల్లల సంరక్షణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కొన్ని కాలనీల్లో పూర్తిగా నీరు రావడంలేదని, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అవసరమైతే ఉద్యమానికి సిద్ధమని, ఈ పోరాటానికి బీజేపీ నాయకులే ముందుండాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శైలజ హరినాథ్ మాట్లాడుతూ త్రాగునీరు ప్రజల ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించే స్థాయిలో తీవ్ర ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.మేడ్చల్ మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్యపై ప్రజల గొంతుకగా బీజేపీ నిలుస్తుందని, ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద రెడ్డి, పాతూరి ప్రభాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, రాగం అర్జున్, పోతుల హరిబాబు రెడ్డి, కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట బాబు రాజు, ఈశ్వర్ కురుమ, రొయ్యపల్లి శ్రీనివాస్ గౌడ్, అవినాష్ చారీ, మహేష్ గౌలికర్, నర్సింగ్ రావు, జకట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించిన కరన్ కోట్ ఎస్ఐ వినోద్ రాథోడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 02): తాండూరు మండల పరిధిలోని చంద్రవంచ గ్రామ శివారులో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్ స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంనికి తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆలూరు మండల నీకు చెందిన వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, యువకులు పాల్గొన్నారు.

# ఆలయ భూములపై వెంచర్ కన్ను..!

## ★ శ్రీరంగవరం గ్రామంలో కబ్జా ఆరోపణలు

మేడ్చల్,మేజర్ న్యూస్ (జనవరి 02): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ఉన్న జనప్రియ వెంచర్ యాజమాన్యం అక్రమ భూకబ్జాలకు పాల్పడిందంటూ గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్లు 335, 337, 338, 339, 340లలో ఉన్న సుమారు రెండు ఎకరాల భూమిని వెంచర్ యాజమాన్యం కబ్జా చేసిందని వారు ఆరోపించారు.అదేవిధంగా, గ్రామంలోని సర్వే నంబర్ 218లో ఉన్న ప్రభుత్వ భూమినీ అక్రమంగా ఆక్రమించి, చుట్టూ ప్రీ కాస్ట్ వాల్స్ నిర్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ వ్యవహారంపై గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, దానిపై స్పందించిన ప్రభుత్వ అధికారులు శుక్రవారం నాడు సర్వేయర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, శ్రీ రంగనాయక స్వామి ఆలయానికి చెందిన భూములు గ్రామ ఆస్తులేనని, వాటిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు సహించబోమని స్పష్టం చేశారు. వెంచర్ యాజమాన్యం ఆలయ భూములు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ గోడలు నిర్మించిందని ఆరోపిస్తూ, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వే నివేదిక ఆధారంగా అక్రమ కబ్జాలను వెంటనే తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గ్రామస్తులు హెచ్చరించారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## ★ జిల్లా రవాణా శాఖ అధికారి పి. వెంకట్‌రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): వికారాబాద్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో జరుగు తున్న రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి పి వెంకట్ రెడ్డి ఆఫీస్ ఆవరణలో జరిగిన టువంటి రోడ్డు భద్రత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులకు మరియు సిబ్బందితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం వికారాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి పైహెల్మెట్ లేకుండా మరియు సీట్ బెల్ట్ పెట్టుకోకుండా ప్రయాణించే వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి రోడ్డు భద్రత గురించి వివరించి సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ పెట్టుకోకుంటే ,రోడ్డు భద్రత నియమాలను పాటించకుంటే కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిబ్బంది మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు టీజీఓస్ అసోసియేషన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

★ మేడ్చల్ జిల్లా 2026 క్యాలెండర్‌లు ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 వాల్ క్యాలెండర్‌తో పాటు టేబుల్ క్యాలెండర్‌లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ, పరిపాలనలో బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, కార్యదర్శి, ఉపాధ్యక్షుడు రవీందర్, విజయ కుమారి, సాంబశివరావు, కిషన్, ఝాన్సీ, రఘునందన్ గౌడ్, ఆనంద్ రావు, రమేష్, సత్యనారాయణ, శంకరయ్య, డాలీతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. సంఘం ద్వారా చేపడుతున్న ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాసేవను మరింత మెరుగుపరచే చర్యలపై ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు.



# నేటి యువత స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు
- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కర యోగి
- బిజెపి రాష్ట్ర నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్






కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 02):కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో శివరామలింగేశ్వర ట్రస్ట్ మరియు పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద163 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, ముఖ్య వక్తగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత భాస్కర్ యోగి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి శ్రీలత రెడ్డి, ట్రస్టు సభ్యులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. యువత ప్రతి ఒక్కరు మేలుకోవాలి బాధ్యత సంస్కృతి విడనాడి భారతీయ సంస్కృతి కాపాడే దిశగా ముందుకు సాగాలి ప్రతి ఒక్కరు మానసికంగా దృఢంగా బాగున్నప్పుడే దేశం బాగుపడుతుంది మన ధర్మం సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించే విధంగా ప్రపంచంలో భారత్ విశ్వ గురువుగా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు సాంప్రదాయాలు కట్టుబాట్లు పాటించాలి అని అన్నారు. అనంతరం శివరామలింగేశ్వర ట్రస్ట్ సభ్యులు వివేకానంద జయంతి సందర్భంగా వార్ల ఆంజనేయులు, రాఘవేందర్ గౌడ్, రామచంద్రయ్య, రాములు, శివ, మోహన్ నాయక్ గ్రామంలో కొంతమందికి వృద్ధులకు స్టాండ్ మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం గ్రామంలో యువజన సంఘ సభ్యులకు. సేవా పురస్కారాలు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బృంగి హరికృష్ణ, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, గాదే మైపాల్, జానకి రామ్ చౌవాన్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్, మోహన్ నాయక్, శశిధర్ రెడ్డి, మేకల హనుమంతు, దండు ఆంజనేయులు, చంద్రయ్య, వార్డు సభ్యులు చెన్నమ్మ, వెంకటేశ్వరి, కొండ నరసింహులు, హరికృష్ణ, వెంకటేష్, రాఘవేంద్ర చారి, శ్రీశైలం, గణేష్, మల్లేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

- చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- ఎంపీని కలిసిన బీజేపీ సర్పంచ్‌లు,పసర్పంచ్‌లు, వార్డు సభ్యులు
- త్వరలో గ్రామాలకు కేంద్రం నిధులు ఎంపీ వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 02):కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని చేవేళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతి ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన ఎంపీని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తుందని సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ, వీధిలైట్లు, స్మశానవాటికలు, బీటి రోడ్లు, మహిళా సంఘాలకు ఋణాలు నిధులతో పాటు, నిరుపేదలకు ఉచిత బియ్యం ఇస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి 80 శాతం కేంద్ర ంలోని ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలో గ్రామ పంచాయతిలకు నిధులు కేటాస్తామని వారికి చూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణగౌడ్, తేరేటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, సురసాని ఎల్లారెడ్డి, ఆనేగౌని అశోక్‌గౌడ్,ఊటు మహేందర్,మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మల్లేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ గౌర పర్వతాలు, నూతన సర్పంచ్‌లు ఎంబడి రమేష్, టేకుమల్ల బాల్‌రాజ్, జాపాల పూజహరిబాబు, బూర మాధురిదిలీప్‌గౌడ్, బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్,ఎరుపుల నరేష్, ఊటు పద్మ,ధార కరుణశ్రీ కుమార్, బొక్క సువర్ణ అంజిరెడ్డి,జైత్వారం ఉపర్పంచ్‌లు అచ్చున సురేష్, దేరంగుల నవీన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో అప్రమత్తంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలి

★ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణకుమారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): ప్రస్తుతం చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ వ్యాధి సంబంధిత వ్యక్తులు చలి నుండి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి సూచించారు. ముఖ్యంగా చలి కాలంలో బయటికి వెళ్లినప్పుడు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా ఉన్ని దుస్తులు ధరించాలని , చెవులలోకి చల్లటి గాలి వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. చిన్నపిల్లలను బయటికి తీసుకెళ్లినప్పుడు వెచ్చగా ఉంచే విధంగా కాళ్లు, చేతులు, తల మరియు శరీరానికి ఉన్ని దుస్తులు ధరింపజేయాలని, వృద్ధులు కూడా చలికి గురికాకుండా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చలి నుండి జాగ్రత్తలు పాటిస్తూ వారి దినచర్యలు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా జ్వరము, దగ్గు, జలుబు కు గురి అయినట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో తెలిపారు.

# మొక్కలు నాటిన పలువురు నాయకులు



శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 02): మొక్కలతో పోల్యూషన్‌ని అరికట్టవచ్చని కావలి మాధురి సురేందర్ అన్నారు. శంకర్‌పల్లి నియోజకవర్గం మోకిల గ్రామంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ కావలి మాదవి సురేందర్ ఆద్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో లాగల శ్రీనివాస్, తలారి లత, లక్ష్మణ్, లాగల కిరణ్ కుమార్, చాకలి ఉమారాణి, ప్రసాద్, సెక్రటరీ ఎల్లయ్య, మణి కంఠ, గ్రామపంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలోని ఉన్నత పాఠశాల అవరణలో భవిత సెంటర్‌కు భూమి పూజా...



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:31): చౌదరి గూడెం లో నీ ఉన్నత పాఠశాల అవరణాలో బుధవారం నాడు ఉదయం వికలాంగుల విద్యార్థులకు నూతన భవిత సెంటర్ కుస్థానిక సర్పంచ్ బొడ ముపాటి శ్వేత చంద్రబాబు గౌడ్ లు భూమిపూజ చేశారు. అనంతరం సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ ఈ మండలంలో నీ గ్రామాలలో చాలామంది వికలాంగులు ఉన్నారని అమే తెలిపారు. గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇక్కడ అధికంగా ఉన్న వికలాంగుల కు ప్రత్యేక పాఠశాల భవనం మంజూరీ చేయాలని గ్రామస్థులు కోరగా ఎవ్వరు పట్టించుకోలేదని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే శంకరన్న మా గ్రామములో అడిగిందే తడువుగా వెంటనే స్పందించి బస్టాండ్ నిర్మించేందుకు దాత కే కే. కృష్ణను ఆదేశించడంతో బుధవారం నాడు గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ఉదయం దాత కే కే కృష్ణ లు భూమి పూజా చేశారు.

-భవిత సెంటర్ కు9 లక్షల 57 వేల రూపాయల ను ఎమ్మెల్యే శంకర్ మంజూరు. ఉన్నత పాఠశాల లో నూతనంగా వికలాంగుల కు ప్రత్యేక పాఠశాల భవనం ప్రారంభోత్సవం బుధవారం నాడు ఉదయం స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ఆదేశం మేరకు గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ భూమి పూజా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హాజరు అలి, జాఖారం సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, గుట్ట రాజు, పంచాయతీ కార్యదర్శి, అహేశ అన్వర్, కాజ, మాధవి, వద్దే రాము, అసలాం, రాఘవేందర్ గౌడ్, పోగుల ప్రకాశ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యజస్ అలీ, అమృతం దామోదర్ హోటల్ అజ్మరి, చోటమియ మసూద్, పుల్ల రాజు , జాని, అయుబ్, బుగ్గరాజు, కే. నాగరాజు, నజీర్, శ్రీను, గొల్ల శ్రీను, గొల్ల చిన్న ప్పా, కే. రమేశ్ గౌడ్, రియాజ్, శేకర్, విరేశ్, ఎం డి. పారం, అనంతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మినర్సింహుడి ఆలయంలో ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి లక్ష్మినర్సింహ్మస్వామి ఆలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కాస సత్యనారాయణ, హైమావతి దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ అర్చకులు లక్ష్మినారాయణచారి మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, సంధ్యరెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరుకాగా గ్రామపంచాయతి పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి దంపతులు గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు సర్పంచ్ కాస సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి గౌరవరం సంధ్యారెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పల్లేటి జంగమ్మయాదయ్య, పల్లేటి పద్మయాదయ్య, వార్డుసభ్యులు పల్లేటి రమేష్, పల్లేటి వెంకటయ్య, విష్ణువర్ధనాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాస వెంకటేష్‌కురుమ, గ్రామస్థులు, నాయకులు కాస శ్రీనివాస్, వెంకటయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ అంగన్వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాల లేమి...

**-చిన్నారులు అవస్థలు - బీజేపీ నాయకుల ఘాటైన ఆరోపణలు, తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**







బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02):జీహెచ్‌ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో, బడంగ్‌పేట్ నుంచి అల్మాస్‌గూడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న అంగన్వాడీ కేంద్రంలో కనీస మౌలిక సౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆరోపించారు.అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, బాత్రూంలలో నీటి సౌకర్యం పూర్తిగా లేకపోవడంతో చిన్నారులు చుట్టుపక్కల ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకుని ఉపయోగించుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన తెలిపారు. చిన్నారుల భద్రత, ఆరోగ్యం గురించి ఆలోచించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

అంగన్వాడీ కేంద్రంలోని టాయిలెట్ల మరమ్మతుల కోసం రూ.36 వేల రూపాయలు, ఇతర రిపేర్ల కోసం రూ.17 వేల రూపాయలు మంజూరైనా, సంబంధిత డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వర్ రావు స్పందించ కపోవడం శోచనీయమని ఆరోపించారు. విడుదలైన నిధులు ఉన్నప్పటికీ పనులు జరగకపోవడం వెనుక నిధుల దుర్వినియోగం జరిగిందన్న అనుమానాలు వ్యక్తం చేశారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం ముందు కాలనీవాసులు చెత్తను వేయడంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఏర్పడు తోందన్నారు. స్థానిక శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి సరైన చర్యలు తీసుకోకపోగా, అక్కడే చెత్తను కాల్చడం వల్ల వచ్చే పొగను చిన్నారులు పీల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ అభివృద్ధి జరిగిందని చెబుతున్నా, అంగన్వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడ కల్పించలేని పరిస్థితి ప్రస్తుత బడంగ్‌పేట్ సర్కిల్‌లో నెలకొందని బీజేపీ నేతలు విమర్శించారు.చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడీ కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# ట్రస్మా క్యాలెండర్ ఆవిష్కరణ



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02)ః ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ట్రస్మా 2026 సంవత్సరం క్యాలెండర్ ను గురువారం వికారాబాద్ లోని శ్రీ వివేకవాణి విద్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్మా స్టేట్ కోరు కమిటీ మెంబర్ ఎం.నాగయ్య మాట్లాడుతూ... ప్రతి కొత్త సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. 2026 సంవత్సరంలో ప్రైవేట్ స్కూల్ కు అంతా మంచి జరగాలని, యాజమాన్యాలు ఆర్థికంగా బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు అన్ని ఒకే తాటిపై ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా ట్రస్మా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మద్దూర్ పాషా, ట్రెజరరీ సుధీర్ తో పాటు వికారాబాద్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు, కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంటుంది

**★ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02)ః యాసంగి పంటకు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో ఉన్న డీలర్ల వద్ద యూరియాను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 3545 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతులు డీలర్ల వద్దకు వెళ్లి అవసరం మేరకు యూరియాను పొందవచ్చునని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు యూరియా అందుబాటులో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యూరియా కొనుగోలు విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02)ః తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ని శుక్రవారం అసెంబ్లీలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం, వికారాబాద్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు అభివృద్ధి పనులపై వారు చర్చించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధి అంశాలు ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు.

# సీఐని సన్మానించిన రావులపల్లి సర్పంచ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) ః చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గోటూరి రాంచంద్రయ్యగౌడ్, పాలకవర్గం సభ్యులు శుక్రవారం చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, గ్రామంలో అందరు కలిసిమెలిసి ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సొసైటీ మాజీ డైరెక్టర్ కేసారం నరేందర్, గ్రామస్తులు గోటూరి విజయ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్, శ్రీనివాస్, దయాకర్, సుధీర్ తదితరులు ఉన్నారు.

సూర్య
10
శనివారం
3 జనవరి 2026

## మిస్‌టీరియస్ సినిమాను అందరూ ఆదరించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 02) మిస్ టీరియస్ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించి ఆదరించాలని మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము లు కోరారు.ఆమనగల్లు పట్టణానికి చెందిన ఉప్పు రాము ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా నిర్మించిన మిస్‌టీరియస్ సినిమాను వారు శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర టాకీస్ లో వీక్షించి ఉప్పు రాము ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినిమాలో నేటి సమాజంలో కుటుంబాలు ఏరకంగా చిదిరం అవుతున్నాయని కళ్ళకు కట్టినట్లు చూపించారన్నారు. నేటి సమాజానికి కావాల్సిన ముఖ్యమైన చిత్రం, చిన్న చిన్న డైరెక్టర్లు గొప్ప ఆలోచనతో సమాజంలో మార్పు తేవడానికి వారియొక్క శ్రమ ను సమాజం ఆదరించేందుకు ప్రతి ఒక్కరూ సినిమా ను చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో రేవల్లి రాజు, జంతుక శంకర్, నాగిళ్ళ జగన్, పూసల భాస్కర్,ప్రభు శంకర్, నాజర్, శ్రీను నాయక్, కోట రాములు, హిమానియాల్, ఉప్పు సురేష్, పాలధిశ్రీను, ప్రేమ్, రమేష్, ప్రవీణ్, కొర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం పిఆర్‌టియు ఉపా ,ధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షులు పి. రాఘవేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి. వెంకట్‌రెడ్డి, వాడ్యాల వెంకట్‌రాంరెడ్డి, సంఘం రాష్ట్ర పత్రిక ప్రధాన సంపాదకులు జగన్‌మోహన్‌గుప్త, మాజీ అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించిన సుధాకర్ పదవీ విరమణ పొందడంతో పాటు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన అశోక్‌రెడ్డి పదోన్నతిపై మండలంనుండి వెళ్ళారు. ఈనేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పిఆర్‌టియు మండల నూతన అధ్యక్షులుగా నాగిల్ల ప్రాథమిక పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. కిషోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుడితాండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి. నవీన్, అసోసియేట్ అధ్యక్షులుగా కొల్కులపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణారెడ్డి, గౌరవాధ్యక్షులు పి. రాఘవేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి. వెంకట్‌రెడ్డి, వాడ్యాల వెంకట్‌రాంరెడ్డిలు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం నాయకులు అన్నెపాక రామలింగం, సి.హెచ్.శికళ వేణుగోపాల్, జి. అశోక్‌రెడ్డి, పరమేష్, పద్మావతమ్మ, రాజేశ్వర్‌రెడ్డి, యాదమ్మ, కవిత, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ సర్కిల్‌లో అన్ని శాఖలతో శానిటేషన్ డ్రైవ్

- ప్రజారోగ్యమే లక్ష్యంగా విస్తృత పర్యటన - శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాలతో డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు నేతృత్వంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు






బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02): బడంగ్‌పేట్ సర్కిల్ 16 పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా బడంగ్‌పేట్ సర్కిల్‌లోని అన్ని డివిజన్లలో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సిబ్బందికి అవసరమైన పలు సూచనలు, సలహాలు ఇస్తూ పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో శుభ్రత కీలకమని, నిత్య పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.డివిజన్ 57లో సాగర్ హైవే గుర్రంగూడ ఎక్స్ రోడ్ నుంచి ప్లేటెక్ రోడ్డు వరకు ఫుట్‌పాత్‌లు, టీచర్స్ కాలనీలోని పార్కులను శుభ్రపరిచారు. డివిజన్ 58లో ప్రశాంతి హిల్స్ పార్కును పరిశుభ్రం చేశారు. డివిజన్ 59లో వెంకట సాయి పార్క్, డివిజన్ 60లో శివ సాయి పార్కులు శుభ్రపరిచారు. డివిజన్ 61లో బట్టెల్ గుట్ట పార్క్‌తో పాటు లోకాయుక్త కాలనీ పార్కును శుభ్రత కార్యక్రమాలతో మెరుగుపరిచారు. డివిజన్ 62లో పెద్ద చెరువు (గ్రీవీ యార్డ్ పార్క్) మల్లాపూర్‌లోని పార్కులను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో డీఈలు అభిమన్యు కుమార్, వెంకన్న, ఏ ఎం సీ లు, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఏఈలు హరీష్, జ్యోత్స్నతో పాటు పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలకు శుభ్రమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## మృతుడి కుటుంబానికి మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 02): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బోసు నారయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 1న మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి నారయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి మాజీ జడ్‌పిటిసి తన ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయగా మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం మృతిచెందిన గ్రామీణబ్యాంక్ విశ్రాంత ఉద్యోగి ఎంగిడి బాలయ్య కుటుంబసభ్యులను మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి రామకృష్ణ ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు అశోక్, నర్సింహ్మా, సురేష్,యాదయ్య, వెంకటేష్, శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నవారు మల్లారెడ్డి

-విశాఖ నగర్ ఫేస్3 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 క్యాలండర్

-కాంగ్రెస్ నేత నవారు మల్లారెడ్డి కి కాలనీ వాసులు శుభాకాంక్షలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 02):అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని విశాఖ నగర్ ఫేస్3 కాలనీ వాసులతో కలిసి శుక్రవారం స్థానిక కార్యాలయంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం2026 క్యాలండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాలండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి, ఐక్యత, పరస్పర సహకారం కోసం వెల్ఫేర్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు కాలనీ వాసుల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రవి, మాజీ కాలనీ అధ్యక్షుడు రమేష్, అలాగే కాలనీ వాసులు రాంరెడ్డి, రమేష్ నాయక్, శ్రీను గౌడ్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం కాలనీకి శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

## డీలర్లు యూరియా అమ్మకాలను ఈపాస్‌లో నమోదు చేయాలి

▶▶ మాడ్గులలో మనగ్రోమోర్ సెంటర్, ఆగ్రోరైతుసేవా కేంద్రాలలో యూరియా నిల్వలు, విక్రయాలను తనిఖీ చేసిన ఏఓ అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): యూరియా నిల్వలు, విక్రయాలను ఎప్పటికప్పుడు ఆధీకృత డీలర్లు ఈ పాస్‌లో నమోదు చేయాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి సూచించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ యూరియా కొరకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ చూడడంతో పాటు ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్‌లో యూరియా కొరకు బుకింగ్ చేసుకునే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. రైతులెవరు కూడ యూరియా కొరకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, యూరియా నిల్వలు మండలంలో సమృద్ధిగా వున్నందున కావాల్సిన రైతులు తమ భూమి పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను సంబంధిత ఆధీకృత డీలర్ షాపుల్లో అందజేసి యూరియా కొనుగోలు చేయాలని ఏఓ సూచించారు.

## అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌కు సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 02): మాడ్గుల స్వయంభ రాశివాలయం వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డిని గురువారం కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు పండి పెంటయ్య, రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్, మాడ్గుల మండల పాత్రికేయులు, గ్రామపంచాయతి పాలకవర్గసభ్యులు, నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా హైద్రాబాద్‌లోని ఎస్‌పి.ఆర్ నివాసంలో ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ను సత్కరించినవారిలో వార్డుసభ్యులు చిన్న కృష్ణ, మద్దెల గణేష్, ప్రభుత్వ ఉద్యోగి ధార రాములు, కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం, అన్నెపాక ప్రవీణ్, తిరుమలాచారి, వంశీ తదితరులు ఉన్నారు. అదేవిధంగా అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపినవారిలో వివిధ దినపత్రికలకు చెందిన మండల పాత్రికేయులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ భారతమ్మ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 02) : మండల పరిదిలోని చౌధర్‌పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కృష్ణమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం మృతి చెందింది. కృష్ణమ్మ మృతి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ మృతురాలు కృష్ణమ్మ ఇంటికి చేరుకొని కృష్ణమ్మ మృత దేహానికి పూలమాల వేసి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు, ఆమే ఆత్మంకు శాంతి చేకూరాలని కోరుకుంటు ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా తక్షన సాయంగా 2వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. సర్పంచ్ మేరిగ భారతమ్మ గోపాల్, ఉపసర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్‌రెడ్డి, నాయకులు శ్రీరామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వడ్ల సత్యం, దుడ్డు నర్సింహ్మా, యాదయ్య, బీరయ్య, చింతకాయల అంజనేయులు, కాలే బాలయ్య, యాదయ్య, బాల్ జంగయ్య, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి : ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.

2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఖైత్లాపూర్‌లో ఉన్న వారి నివాసంలో డివిజన్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పార్టీని మరింత పటిష్టం చేయడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజలంతా నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలుఆశయాలు నెరవేరే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ లక్ష్యంగా కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సరికొత్త ఆలోచనలతో జోష్‌తో ముందుకు సాగాలని ఆశీర్వదిస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎల్లవేళలా అండగా నిలవాలని, పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం, సుంకన్న, విఠల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, జమీల్, కనకయ్య, రాము, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, శివ జిల్లా, బాల, నరసింహా యాదవ్, సప్పిడి భాస్కర్, నాగేందర్, అంజి రెడ్డి, జిబిన్, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, ఆది రెడ్డి, చోట మొయిజ్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో మహిళా భవనం ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బ్లాక్. సి, రోడ్ నెం 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని వివిధ పొదుపు సంఘాల సభ్యులు , స్థానిక మహిళా నేతలు కలిసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పొదుపు సంఘాల కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాల భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలియజేస్తూ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే అరెకెపుడి గాంధీకి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లతో పాటుగా సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఏ ఆర్ క్యూ స్కూల్ కు ఏడు ప్రపంచ రికార్డులలో చోటు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు.

ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతాలు అందర్నీ ఆశ్చర్యపరిచాయి.

వారి ప్రతిభను ఏడు ప్రపంచ రికార్డులలో నమోదు చేసినట్లుగా జాతీయ కో ఆర్డినేటర్ లయన్ కె వి రమణారావు అతిథుల సమక్షంలో ప్రకటించారు. ప్రపంచ రికార్డుల పేర్లు వరుసగా యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ గ్లోబల్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్,జీనియస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్, అమేజింగ్ కిడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్గా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ

తమ అద్భుత నైపుణ్యంతో 7 ప్రపంచ రికార్డులు సాధించిన

ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

సుమారు 45 మంది విద్యార్థులు బ్లైండ్ ఫోల్డ్ ద్వారా ప్రదర్శించిన సిక్స్త్ సెన్స్ అద్భుతాలు అందరిని అబ్బుర పరిచాయని ప్రశంసించారు.

నాకు తెలిసి ఆంధ్ర ప్రదేశ్ లోనే ఈ స్కూలు విద్యార్థులు మాత్రమే ఈ ఘనత సాధించారని అన్నారు. విద్యార్థులను ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన స్కూలు చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మికి అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ,వి విద్యాసాగర్ నాయుడు సూపరిండెంట్




అఫ్ పోలీస్ ,ప్రముఖ నటుడు ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.

లేదంటే ఈ పిల్లలు చేసే అద్భుతాలను చూసే అవకాశం ఉండేది కాదని తెలిపారు. ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మీ మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాధించవచ్చుని తమ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్స్ జాతీయ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు, ప్రముఖ నిర్మాత బుగత నర్సింగరావు,ప్రముఖ సినీ నటులు ప్రసన్నకుమార్,నటుడు ఆలీ, వ్యాఖ్యాత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నందికంటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్త ఏడాది 2026 పురస్కరించుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, వంశీ ముదిరాజ్, నాగరాజు తదితరులు రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ ఎస్ నేతనందికంటి శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని బీఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్, అనితలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన ఆశీస్సులు స్వీకరించారు. నూతన సంవత్సరంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసేవలో నాయకులు మరింత చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# దైవచింతన అలవర్చుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 2) : ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డు(జాజుగుట్ట) హనుమాన్ ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. దైవసేవలో ఉంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సొసైటి మాజీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్‌గౌడ్, దర్శన్‌గౌడ్, పైండ్ల ప్రశాంత్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, కమ్మరి రవి, నడిమోళ్ల రవీందర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

### తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా డైరీ-క్యాలండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ)హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సర డైరీ,క్యాలండర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. ఈ.వెంకటాచారి,ఆర్డీవో కె. రామకృష్ణ,అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్,కార్యదర్శి బాల శంకర్,కోశాధికారి మహ్మద్ నయీముద్దీన్,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్రామ్‌రెడ్డి,జిల్లా కార్యవర్గం సభ్యులతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శిల తరపున జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు ..

### సెక్రటేరియట్ లో సీఎంను కలిసిన జ్యోతి రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు జ్యోతి రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ... నూతన ఏడాదిలో రాష్ట్రం మరింత ఆర్థికంగా అభివృద్ధి చెంది, అన్ని రంగా ల్లో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గత ఏడాది మాదిరి ,ఈ ఏడాదిలో కూడా ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ తన విజయ పరంపరను కొనసాగించాలని తెలిపారు.

### ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు.. అడిషనల్ డిసిపి వీరన్న,

కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు.కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదని, అది ప్రాణాలకు భద్రత అనే కూకట్ పల్లి ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వీరన్న అన్నారు.జాతీయ రహదారి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, శ్రీహర్ష ఫౌండేషన్ హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిసిపి వీరన్న, ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య పాల్గొన్నారు. దీనిలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.